www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 1, ఫిబ్రవరి 2026 పేజీలు:4

## పుర పోరుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి
# బస్తీ ప్రచారం..

- 4వ వార్డులో మార్నింగ్ వాక్ చేసిన ఎమ్మెల్యే

2



## తొర్రూరు మున్సిపాలిటీలో
## కాంగ్రెస్ విజయభేరి
# ఖాయం



- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- గల్లీగల్లీలో మంత్రి పాదయాత్ర
- కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం
- 2వ వార్డు అభ్యర్థి తూనం శ్రవణ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచార జోరు



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి /ఓరుగంటి సైదులు)-జనవరి 31:

తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమడ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం హోరెత్తుతోంది. ఈ ప్రచారంలో భాగంగా శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పార్టీ అభ్యర్థుల తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూనం శ్రవణ్ గెలుపును కాంక్షిస్తూ మంత్రి పొంగులేటి గల్లీ గల్లీ తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి వెంట ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ కార్యకర్తలు, మిగతా 2లో..



## ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ
# తప్పదు..

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని జిల్లా ఎస్పీ సునీతారెడ్డి అన్నారు. జిల్లా పోలీసు శాఖలో గత 35 ఏళ్లుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనం గా సత్కరించారు. మిగతా 2లో..



- విశ్రాంత జీవితం కుటుంబంతో ఆనందంగా గడపాలి
- పోలీసు శాఖ ప్రతిష్టను పెంచిన సేవలకు అభినందనలు
- విశ్రాంత పోలీసు ఉద్యోగులను ఘనంగా సన్మానించిన ఎస్పీ సునీతరెడ్డి





# తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయభేరి ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో తొర్రూరు వీధులు కాంగ్రెస్ జెండాలతో నిండిపోయాయి. అభ్యర్థి శ్రవణ్ కున్న స్థానిక ఇమేజ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు శ్రీరామరక్ష అని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు మంత్రి పొంగులేటిఅంగడి సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యం నడుస్తోంది. మున్సిపాలిటీల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తాం. పారదర్శక పాలన కావాలంటే చేతి గుర్తుకు ఓటు వేయాలి, అని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో తొర్రూరు రూపురేఖలు మారుస్తామని మంత్రి హామీ ఇచ్చారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. రెండో వార్డు అభ్యర్థి తూనం శ్రవణ్ ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ సమస్యలపై పోరాడే వ్యక్తి అని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందని, ప్రజలంతా ఏకతాటిపై నిలిచి కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, సీనియర్ నేతలు, వేలాదిమంది కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.



# పుర పోరుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి బస్తీ ప్రచారం

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 31:

పుర పోరును పురస్కరించుకొని ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం నాలుగవ వార్డులో బస్తీ పోరు చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శరవందతో కలిసి ఇంటింటికి వెళ్తూ మార్నింగ్ వాక్ చేపట్టి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శివాలయం అభివృద్ధి కోసం 50 లక్షలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎనిమిది లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే తాగునీటికి 85 లక్షలు, ట్యాంకు నిర్మాణానికి ఐదు లక్షలు సీసీ రోడ్లకు 40 లక్షలు మరో 60 లక్షలతో సీసీ రోడ్లు డ్రైన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో పట్టణం పూర్తిస్థాయిలో నిర్వీర్యమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచం దర్ నాయకులు పరశురాములు చంద్ర శేఖర్ రెడ్డి లక్కాకుల సతీష్ ఎస్ఎల్ఎన్ రమేష్ బ్రహ్మంచారి పాకనాటి కృష్ణ ఎల్ఐసి కృష్ణ బొంబాయి మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో పాటు వారి సతీమణులకు ఘన సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాకీ యూనిఫామ్ ధరించి ప్రజల రక్షణకే జీవితాన్ని అంకితం చేసినా పోలీసు అధికారులు పదవీ విరమణ పొందిన వారి సేవల విలువ మాత్రం ఎప్పటికీ తరగదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. కంట్రోల్ రూమ్ ఎస్సై బాలయ్య, దేవేంద్రయ్య, పెబ్బేరు ఏఎస్ఐ శ్రీనివాసులు, వనపర్తి రూరల్ ఏఎస్ఐ దౌలత్ ఖాన్, ఆత్మకూరు హెడ్ కానిస్టేబుల్ మన్యపు రెడ్డి లు పదవీ విరమణ చేసిన వారిలో ఉన్నారు. ఆ తర్వా త పదవీ విరమణ పొందిన అధికారులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన జిపిఎఫ్ ఇన్స్యూరెన్స్ తదితర బెనిఫిట్స్ బిల్లులను అందజేసి మిగిలిన ప్రయోజనాలు త్వరిత గతిన అందేలా చూడాలని సంబంధిత సెక్షన్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సాయుధ బలగాల అదనపు ఎస్పి వీరారెడ్డి డిసి ఆర్‌బి డి ఎస్ పి బాలాజీ ఏవో సునందన కొత్తకోట సీఐ రాంబాబు వనపర్తి సీఐ రత్నం స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ కుమార్ అప్పలనాయుడు పాల్గొన్నారు.




# ప్రధాన పార్టీల అభ్యర్థులకు రెబల్ అభ్యర్థుల గుబులు

## 3 వరకే ఉపసంహరణ గడువు

**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ జనవరి 31:**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులకు రెబల్స్ అభ్యర్థుల గుబులు పట్టుకుంది. ఈనెల 28వ తేదీ నుండి నామినేషన్లు ప్రారంభమై 30వ తేదీ తో గడువు ముగియడం తో రెబల్స్, స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటారా బరిలోనే కొనసాగుతారా పోటీలో ఉంటే తమ ఓట్లు ఎక్కడ చీలుస్తారోనని ప్రధాన పార్టీల అభ్యర్థులకు టెన్షన్ మొదలైంది. ఉపసంహరణకు జనవరి 3వ తేదీ వరకే గడువు ఉండడంతో ప్రచారం కొనసాగిస్తూనే రెబల్స్ స్వతంత్ర అభ్యర్థులను మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.

బరిలో గల అభ్యర్థులకు రిజర్వేషన్ కలిసి రాకపోవడంతో ఇతర వార్డులలో పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో వార్డులో ఓటర్లు ఎవరిని అందలం ఎక్కిస్తారోనని అర్థం కాక ఓటర్లను



ఆకర్షించేందుకు వివిధ రకాలుగా ప్రచారం ప్రారంభించారు.

చైర్మన్ పీఠం మాదేనని కాంగ్రెస్ టీఆర్ఎస్ లో పోటాపోటీ ప్రచారం

కాంగ్రెస్ నుండి బృంగి రత్నమాల చైర్మన్ అభ్యర్థిగా పట్టణంలోని ఏడో వార్డులో పోటీ చేస్తుండగా టిఆర్ఎస్ నుండి ఎడ్మ రాధిక చైర్మన్ అభ్యర్థిగా 16వ వార్డులో పోటీలో ఉన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటి లో 22 వార్డులు ఉన్నాయి 22 వార్డులకు గాను 108 మంది నామినేషన్లను దాఖలు చేశారు. నిర్వహించిన నామినేషన్ల పరిశీలన లో బరిలో గల అభ్యర్థుల నామినేషన్లు రద్దు కాలేదన్నారు.



# ఎర్రగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
వనపర్తి మండలం కాశీంనగర్ శివారులో గల ఎర్రగట్టుపై వెలసిన ఆంజనేయ స్వామిని(అంజన్న) ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం దర్శించుకున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగ తర్వాత రెండవ వారం త్రయోదశి రోజున గుట్టపై గల ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి గుట్టపైకి వెళ్తున్న క్రమంలో దారి ప్రమాదకరంగా ఉందని గుర్తించారు. వచ్చే ఏడాది నాటికి దారి ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# విస్ డమ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 31:**
కల్వకుర్తి పట్టణంలోని విస్ డమ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల తినుబండరాలను స్వయంగా తయారుచేసి పాఠశాల ఆవరణలో స్టాల్ గా ఏర్పాటుచేసి తయారుచేసిన తినుబండారాలను విక్రయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండి వంటలపై అవగాహన అవసరం అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ ప్రోగ్రాంకు వచ్చిన మైనార్టీ సెల్ నాయకురాలు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యురాలు రేష్మ బేగం విద్యార్థులు తయారుచేసిన తినుబండారాలను పరిశీలించి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# బాధలో ఉన్నవారికి అండగా... మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ

**నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి:**
ఒక్క ప్రమాదం... ఒక్క అనారోగ్యం... కుటుంబాల జీవితాలను తలకిందులు చేస్తాయి. అలాంటి కష్టకాలంలో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని వంగర గ్రామానికి చెందిన పలువురు బాధితులకు మానవత్వంతో అండగా నిలిచింది మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ.



వివిధ రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కండె భాను ప్రకాష్, భాను కిషోర్, కనకం హరీష్, మాట్ల కుమారస్వామి ల పరిస్థితిని తెలుసుకున్న సొసైటీ ఆర్గనైజర్ కొండిపాముల సుహాసిని వెంటనే స్పందించారు. బాధితులను స్వయంగా పరామర్శించి, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం, పండ్లు అందజేశారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వంగర గ్రామానికి చెందిన మహమ్మద్ జాంగీర్ కు కూడా మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించి, ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కొండిపాముల సుహాసిని మాట్లాడుతూ, "బాధలో ఉన్నవారికి చేయూత ఇవ్వడమే నిజమైన సేవ. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ అండగా నిలుస్తుంది" అని తెలిపారు.

కష్ట సమయంలో తోడుగా నిలిచిన సొసైటీ సేవలను గ్రామస్తులు హృదయపూర్వకంగా అభినందించారు. వంగర గ్రామంలో ఈ సంఘటన మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది.

# న్యాయవాది మురళీధర్ రెడ్డి మృతి బాధాకరం

### -బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**




వనపర్తి పట్టణం 23వ వార్డుకు చెందిన న్యాయవాది మురళీధర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం మృతదేహానికి పూలమాలవేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు. మురళీధర్ రెడ్డి ప్రతి ఒక్కరితో కలవిడిగా ఉండేవారని ఆయన లేని లోటు బంధుమిత్రులకు కుటుంబ సభ్యులకు తీర్చలేనిదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ ఎత్తం రవి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఐ. సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 31:**
ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి 21 వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని, ఇంద్రానగర్ 21 వ వార్డు కౌన్సిలర్ గా టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గోరటి శివశంకర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు శనివారం ఇంద్రానగర్ 21 వార్డులో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఇంటింట ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్



మాట్లాడుతూ. వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని. చేస్తానన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి వార్డు ప్రజలు ఆశీర్వదించాలని చేతులెత్తి నమస్కరిస్తున్న గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని చెప్పి దొంగ మాటలు చెబుతుందని వాళ్ళ మాయమాటలు నమ్మి మోస పోవద్దన్నారు. ఆయన వెంట మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాసులు, రాజు గౌడ్, శ్రీధర్ మోహన్ గౌడ్ , శేఖర్ నేరటి, కరాటే రవి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతకు చెక్ -- యాప్ ద్వారానే బుకింగ్ : ఏఈఓ కమల్ హాసన్

**నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి**

రైతులకు యూరియా ఎరువులు సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యూరియా బుకింగ్ యాప్ ఎంతో ఉపయోగకరంగా మారిందని మండలంలోని ముల్కనూర్ వ్యవసాయ విస్తరణ అధికారి కమల్ హాసన్ తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పేరు, ఆధార్ నంబర్, పాస్‌బుక్ వివరాలు నమోదు చేసుకుని అవసరమైన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని చెప్పారు. యాప్‌లో బుకింగ్ చేసిన రైతులకు మాత్రమే యూరియా అందించడం వల్ల అక్రమ నిల్వలు, దళారీల బెడద తగ్గుతుందని ఆయన



స్పష్టం చేశారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ యాప్‌ను వినియోగించి, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ కమల్ హాసన్ సూచించారు. యాప్ వాడకంపై ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.



# అదుపుతప్పి బోల్తా పడిన ఆటో పలువురికి గాయాలు.!

## మేడారం వెలుస్తుండగా ఘటన.!

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 31**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెలికట్టే వద్ద మేడారం వెళుస్తున్న ఆటో శనివారం తెల్లవారుజామున సుమారు నాలుగున్నర గంటల ప్రాంతంలో అదుపుతప్పి బోల్తా పడినట్టు సమాచారం .. ఈ ఘటనలో తొర్రూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వార్డెన్ విధులు నిర్వహిస్తున్న మురళి కి తీవ్ర గాయాలు కాగా అతని భార్య కూడా గాయాలయ్యాయి. మొత్తం ఆటోలో ఐదుగురు ప్రయాణిస్తున్నట్టు తెలుస్తుంది.. ఆటో డ్రైవర్ మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి... సమాచారం అందుకున్న 108 సిబ్బంది పైలెట్ రాజు, ఈఎంటి మహేష్ లు వారిని వెంటనే ఎంజీఎం కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలి: వేముల మారయ్య

**యాదాద్రి భువనగిరి, జనవరి 31 (నేటి ఫోకస్ న్యూస్)**



కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య పిలుపునిచ్చారు. భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి అధ్యక్షతన జరగగా, బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరివెళ్ల ప్రభాకర్, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నరేష్, బోనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**- డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజ్**

**లి ఉపాధి హామీ సామాజిక తనిఖీలో అక్రమాల గుర్తింపు**

**లి కార్యదర్శులపై ఆగ్రహం..**

**రూ.1.23 లక్షల రికవరీకి ఆదేశం**

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 31**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో అవినీతికి పాల్పడినా, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజ్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సమయపాలనపై ఆగ్రహం

ఈ సమావేశానికి ఉన్నతాధికారులైన పీడీ, ఎంపీడీవోలు నిర్ణీత సమయానికే హాజరైనప్పటికీ, పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆలస్యంగా రావడంపై పీడీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీ తండా, ఎల్బీ తండా, కొరిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శుల తీరును ఆయన తప్పుబట్టారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన బీసీ తండా కార్యదర్శికి రూ. 25 వేలు జరిమానా విధించడంతో పాటు, ఇతర నిర్లక్ష్యపు కార్యదర్శులకు కూడా పెనాల్టీలు విధించారు.

బయటపడిన అక్రమాలు

మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో 2024-25 సంవత్సరానికి సంబంధించి చేపట్టిన 265 పనులపై రూ. 3.40 కోట్లు సామాజిక తనిఖీ బృందం నివేదికను సమర్పించింది. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి..

పని చేయకుండానే కూలీల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం, మొక్కలు నాటకుండానే నిధులు డ్రా చేయడం, ఒకరి బదులు మరొకరు పనులు చేయడం, కొలతల్లో భారీ తేడాలు, జాబ్ కార్డుల మంజూరీలో జాప్యం, రిజిస్టర్ల నిర్వహణలో లోపాలు.

రికవరీకి ఆదేశాలు

ఈ లోపాలను గుర్తించిన అధికారులు మెుత్తం రూ. 1.80 లక్షల రికవరీ చేయాలని ఆదేశించారు. ఇందులో రూ. 60 వేలు పెనాల్టీ రూపంలో వసూలు చేయనున్నట్లు తెలిపారు. పనులు పారదర్శకంగా జరగాలని, విలేజ్ మానిటరింగ్ కమిటీలు సక్రియంగా ఉండాలని పీడీ సూచించారు.




# నూతన ఎస్సై గంగరాజును కలిసిన బొల్ల రవి

**తూప్రాన్ ,జనవరి 31(నేటి ఫోకస్ న్యూస్):**

తూప్రాన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గంగరాజును తూప్రాన్ మండల వైస్ ప్రెసిడెంట్ బొల్ల రవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై గంగరాజుకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# 12 వ వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న పులి మామిడి మమత

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 31**

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత తన వార్డు ప్రజలతో మమేకమై అందరితో కలిసి మెలిసి ప్రతి గడప గడప తిరుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి భారీ మెజారిటీ అందించాలన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త అయిన పులిమామిడి రాజును 12వ వార్డు తరపున మాపై నమ్మకం ఉంచి మీరందరూ మీ యొక్క అమూల్యమైన ఓటును వేసి గెలిపించారని గుర్తుచేశారు. 12 వ వార్డులో ప్రతి వాడలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తీర్చామని, ప్రతి ఒక్క కుటుంబానికి ఏదో రకంగా మాకు తోచిన సహాయాన్ని అందించామని, ఇంకా రానున్న రోజుల్లో కూడా మా యొక్క సేవలను 12 వ వార్డు ప్రజలకు అందిస్తామని, అదేవిధంగా ఇప్పుడు కూడా మన వార్డును ఇంకా అభివృద్ధి చేసుకోవడానికి మీరందరూ ఏకమై మాపై నమ్మకం ఉంచి ఈసారి భారీ మెజారిటీ అందించాలని విజ్ఞప్తి చేశారు. నేను చెప్పడం కాకుండా మీరే గమనించి, మన వార్డు అభివృద్ధిని చూసి, ఓటెయ్యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు మాధవి, శశికళ, రాణి, పుష్పమ్మ, కృష్ణవేణి, అనిత, అనిల్, గుణాకర్, వేణు, చిన్న, జిజ్జు, రాము, సోమ శంకర్, ఫయాజ్, జబ్బార్ పాల్గొన్నారు.